
ఇంటి తలుపునకు తాళం పెట్టి రెండడుగులు ముందుకు వేశాడతను. ''ఏయ్ పిల్లాడా.. ఆగు'' పిలిచిందామె వెనక నించి.

ఆ పిలుపులోని అల్లరితనం అతనికి నచ్చి, ఆగాడు. వెనక్కి తిరిగి చూశాడు.

పక్క యింటి గుమ్మంలో మధ్యన నుంచుందామె. రెండు చేతులూ పైకెత్తి గుమ్మానికున్న పై చెక్కను తాకుతూ అతను తిరిగి చూడగానే నవ్వింది మత్తుగా.

# దాంపత్య రహస్యం

అడల్ట్స్ ఓన్లీ కథ A



నిండుగా వున్న తన ఎద సంపదను రెండు కళ్లతో చూపిస్తూ అడిగింది గోముగా- ''వద్దా..?'' అంటూ. అతను కంగారుగా తల తిప్పుకుని గేటు దాటి బయటకు పరిగెత్తాడు.

ఆగమని అడిగిన ఆ ముద్దు గుమ్మ పేరు భానుప్రియ. కన్నె పిల్ల కాదు. పెళ్లయి, భర్తవున్న అర్ధాంగి. మూడు పదుల వయసున్న ముగ్ధ.

ఆమె పిలుపునకు ఆగి చూసిన అతనికీ పెళ్లయింది. పేరు శ్రీధర్. అతని వయసు ఆమెకన్నా రెండేళ్ళు తక్కువే.

ఆ యిద్దరూ వుంటున్నది ఒకే కాంపౌండ్‌లో వున్న పక్క పక్క యిళ్లల్లో.

చిలిపి కోరికల గుత్తులను బాణాల చివరనే తగిలించుకు తిరిగే ఆ మదనుడు ఎప్పుడు, ఎవరిని, ఎక్కడ గురిచూసి ఆ బాణంతో కొట్టి గిలిగింతలు రేపుతాడో అతనికే తెలియాలి.

శ్రీధర్‌ను చూసిన తొలి క్షణంలోనే భానుప్రియకు అటువంటి మదనబాణం తగిలింది. అతన్ని చూస్తే చాలు, ఆమె మనసు తీయగా మూలుగుతుంది. కళ్లు అతని మీద నుంచి కదలవు. కానీ, శ్రీధర్ పరిస్థితి వేరు. అతని మనసులోని ప్రతి అణువులో నిండిపోయి ప్రతి క్షణం అతన్ని తియ్యగా పలకరిస్తూనే వుంటుంది అతని భార్య దీపిక. భానుప్రియ చూసే చూపులంటే అతనికి గాభరా. మనసుకు కొక్కాలు తగిలించి లాగేసే ఆమె కాటుక కళ్ల చూపుల చురుకుదనం తట్టుకోలేక పక్కకి పారిపోయేవాడు.

దీపిక కాన్పుకని పుట్టింటికి వెళ్లి నెల రోజులయింది. ఈ నెలరోజుల్లోనూ మరీ చెలరేగిపోయింది భానుప్రియ.

ఆ రోజు ఆదివారం. ఉదయం పది దాటింది. ఆరోజు మరో చిలిపి దొంగాట..

''రావచ్చా లోపలికి?'' సగం తెరిచిన తలుపులోంచి

శారదా ప్రసాద్

లోపలికి రాబోతూ అడిగింది భానుప్రియ.

తలుపు పూర్తిగా తెరుచుకోకుండా వుండేందుకు, ఎడం చేత్తో తలుపు గడియను తన వేపు లాగి పట్టుకుంటూ, తాను లోపలికి వచ్చే వెలితి లేని ఆ యిరుకులోంచే లోపలికొచ్చింది భానుప్రియ. ఆ చేష్టకు పైట చాటున పల్చటి జాకెట్టులోవున్న ఆమె ఎద పొంగులు రెండూ తలుపు అంచుకు ఒకదాని తరువాత మరొకటి మెత్తగా ఒత్తుకుని, కోలగా మారి, తిరిగి గుండ్రంగా, నిండుగా మారాయి. కావాలనే చాలా స్లో మూమెంట్‌లో లోపలికొచ్చింది భానుప్రియ. కళ్లు యింతింత చేసుకు చూశాడు శ్రీధర్- అణిగి విచ్చుకున్న ఆ పూల బంతుల్ని.

''రండి, రండి.. ఏం కావాలి?'' గౌరవం కంటే గాభరా ఎక్కువ వినిపించిందతని గొంతులో. తనకు కావలసిన రియాక్షనే వచ్చినందుకు లోలోపలే నవ్వుకుందామె.

''ఏం చేస్తున్నావు?'' చుట్టూ చూస్తూ అడుగుతూ కుడిచేత్తో జడను లాగి భుజం మీద నుండి ముందుకు వేసుకుంది భానుప్రియ. లాగిన ఆ విసురుకి జడలో వున్న రెండు మూరల, నాలుగు వరసల మల్లెలదండ గాల్లో వుయ్యాలలూగింది, చుట్టూ వున్న గాలి తరంగాల్లో తన పరిమళాన్ని చిక్కగా అలుముతూ, కలుపుతూ.

గుప్పున తగిలిన మల్లెపూల సువాసనకు శ్రీధర్ మనసు మత్తుగా మూలుగుతూ ఎగిరెళ్లి మరుక్షణంలో అతని భార్య పక్కన వాలింది. బుగ్గలను ముద్దాడబోతే దీపిక కొంటెగా తల పక్కకి తిప్పినప్పుడు తగిలీ తగలక జారిపోయిన బుగ్గల మెత్తదనంతోపాటు ముక్కులకు తగిలే యిదే మల్లెల వాసన గుర్తుకొచ్చిందతనికి.

వూహల్లోంచి బయటపడుతూ ''అదే...వంట'' అన్నాడతను.

''బాగా వచ్చా? లేకపోతే నే చేసి పెట్టనా?''

''ఆ..అదే..ఏదో, మా ఆవిడ నేర్పినంతముటుకు..''

''మరి..కొత్తరుచులు వద్దా?..నేర్పుతా, నేర్చుకుంటావా?'' అంటూ చీర కుచ్చెళ్లు కుడిచేయి గుప్పెటతో పట్టుకు పైకిలాగి బొడ్డు పక్కనే చీరలో దోపుకుందామె.

పసుపు పచ్చగా వున్న ఆమె సన్నటి కాలివేళ్లు పాదాలకి అంటించిన బుల్లి బుల్లి పనసతొనల్లా వున్నాయి. బంగారు రంగు ఛాయలో వున్న కాళ్లని సున్నితంగా చుట్టుకుని ఒద్దికగా పడుకున్నాయి అదే బంగారు రంగులో వున్న పట్టీలు.

ఎండకు, వేడికి కమిలిపోకుండా అపురూపంగా దాచుకున్న తెల్లటి మెత్తటి అందాల్ని అనుకోకుండానే అతనికి విప్పి చూపిస్తోంది భానుప్రియ.

ఆమె కాళ్లను పాదాలను చూడగానే తన దీపిక అల్లరి గుర్తొచ్చింది శ్రీధర్‌కి. మంచం మీద పడుకున్న దీపిక పిలుస్తున్నా వినబడనట్లు పుస్తకంలో తల దూర్చేవాడు, మంచానికి మరో అంచున అటు తిరిగి కూర్చున్న శ్రీధర్.

''ఇదిగో అబ్బాయ్... నిన్నే వినపడదా'' ముందు మర్యాదగా అడిగేది, దీపిక.

అప్పటికీ పలక్కపోతే, రెండు క్షణాల తర్వాత అతని వీపుమీద పడేది, మెత్తటి పూలచెండు లాంటి ఆమె అరికాలు. ఆ స్పర్శకే అతని నరాల్లోని రక్తం జివ్వున పొంగేది.

ఐదు వరసలు కలిపికట్టిన పూలగుత్తిలా వున్న వేళ్లను వీపులో గుచ్చుతూ పైపైకి జరిపి అతని భుజం మీదకి చేర్చి నిటారుగా నిలబెట్టేది పాదాన్ని. నుంచున్న పాదాన్ని పక్కకి వంచి పూలరేకుల్లాంటి కాలివేళ్లు అతని గడ్డం కిందకి జొనిపి ముఖాన్ని కుదిపి తన వేపునకు తిప్పుకునేది దీపిక.

చూపు తిప్పకుండా అతన్నే చూస్తున్న భానుప్రియకు అతని ఆలోచనలు తెలియవు.

కాని, అతని చూపులు తన పాదాల చుట్టూ తారట్లాడటం చూసి,

''బావుందా గోళ్లరంగు?'' పాదాల్ని ముందుకు తోసి కాలివేళ్లు పైకీ కిందకీ కదుపుతూ అడిగిందామె.

దీపిక జ్ఞాపకాల్లోంచి బయటపడ్డ శ్రీధర్ అన్నాడు. ''ఎబ్బే..అదేం లేదండి. బావుంది..అది కాదు..ఏంలేదు'' అతని చూపులోనూ మాటలోనూ కూడా వెర్రితనం వచ్చేసింది ఆ కంగారులో.

తెల్లటి బుగ్గలు పొంగిపోయేలా పకపకమని నవ్వింది భానుప్రియ. ఆ బ్రహ్మదేవుడు చాలా ఓపిగ్గా కూర్చుని చెక్కినట్లున్న ఆమె పలువరస తళుక్కున మెరిసింది. నవ్వటం ఆపితే ఆ అందాలు మాయమైపోయి, మళ్లీ కనిపించవన్న ఆదుర్దాతో ఆ పలువరసనే చూస్తూ వుండిపోయాడు శ్రీధర్.

ఆమె పలువరసను చూస్తున్న శ్రీధర్‌కు దీపిక పళ్లలోని పదును గుర్తొచ్చి, అప్రయత్నంగా చెవిని తడుముకున్నాడు.

వేడెక్కిపోయిన ఒకరి నగ్న శరీరం మరొకరి చేతుల్లో మెత్తమెత్తగా నలిగి, కరిగిపోయే సమయంలో, ఒకరిలో ఒకరు మరో కొత్త అందం



## ఆనందం

విదేశాల్లో స్పెషల్ ప్రోగ్రాంలు, షూటింగ్‌లంటే ఎంతో ఇంట్రెస్ట్ చూపిస్తారు మన తారలు. మొన్నామధ్య ముజె షాదీ కరోగీ చిత్రం షూటింగ్ దుబాయ్‌లో జరిగింది. ఈ షూటింగ్‌లో భాగంగా నైట్‌క్లబ్ సీన్ ఎంతో బాగా వచ్చేలా తనవంతు సాయం చేసింది ప్రియాంకాచోప్రా. మంచి రొమాంటిక్ సీన్‌లో నటించడానికి ఎందుకో ఇంట్రెస్ట్ చూపించని సల్మాన్‌ఖాన్‌కి తనవంతు తోడ్పాటు నందించింది.

కోసం వెతుకుతున్నట్టు ఒళ్లంతా తడిమి తడిమి చూసుకునే వేళలో, దొరికిన తన చెవికొసను ముని పళ్ల మధ్యన సున్నితంగా యిరికించి, గుండ్రంగా ముఖాన్ని తిప్పే దీపిక కొంటెతనం గుర్తొచ్చింది.

''అంతగా నచ్చిందా, నా నవ్వు? కళ్లార్పకుండా చూస్తున్నావు'' అడిగింది భానుప్రియ.

''వూహూ.. అదేం కాదులెండి'' తలదించుకుంటూ అన్నాడు శ్రీధర్.

ఏదో గుర్తొచ్చినట్టు శ్రీధర్ వంక చూసింది భానుప్రియ.

''చేతులు చూసి జాతకం చెప్పటం నీకు తెలుసటగా? నా చేయి చూసి జాతకం చెపుతావా?'' ఎడం చేయి ముందుకు చాపుతూ అడిగిందామె.

''ఎవరన్నారండీ..నాకు రాదు'' బొద్దుగా, మొగ్గలా వున్న ఆమె అరచేతి మీద నుండి దృష్టిని తిప్పుకోలేక అటు చూస్తూనే వెనక్కి జరిగాడు శ్రీధర్.

''నీ రుణం వుంచుకోనులే. ఎలా ఓలా తీరుస్తాను. కొంచెం చేయి చూసి చెబుదూ?'' అంటూ ఆమె ఎడం చేతిని బలవంతంగా అతని కుడిచేతిలో పెట్టింది.

ఉక్కిరిబిక్కిరయిపోయాడు శ్రీధర్. వెచ్చటి ఆమె చేతి మెత్తదనానికి తెంపిన గులాబీ రేకుల్ని గుప్పెట నిండా పట్టుకున్నంత హాయిగా వుందతనికి. అప్పుడే ఎర్రబారుతున్న లేత ఎర్ర తామర మొగ్గలా వుంది భానుప్రియ అరచేయి.

తన చేతి గుప్పెట బిగిస్తూ ఒత్తి చూశాడు ఆమె చేతిని శ్రీధర్. పల్చటి, పచ్చటి చర్మం కింద బుస్సున పొంగింది ఎర్రటి రక్తం. గుండెనే పట్టుకు ఒత్తినట్టు, చిన్న ప్రకంపన భానుప్రియ నిలువెల్లా.

అతని తలంతా దిమ్ముగా అయిపోయింది. విచక్షణ క్షణక్షణానికీ కరిగిపోతోంది. ఆ స్పర్శ చాలదనిపించింది శ్రీధర్‌కి. ఇంకా ఏదో కావాలి. దగ్గరగా హత్తుకుపోయేలా.

అప్పటివరకూ రెప్పవాల్చకుండా చూస్తున్న ఆమె అరచేతిని ముందుకి లాక్కుని పెదాలకు హత్తుకుని ముద్దుపెట్టుకున్నాడు శ్రీధర్.

ఝల్లుమంటూ పల్చటి ఓ మెరుపుతీగ తన శరీరంలో ఒక పక్కనుండి మరోపక్కకు దూసుకుపోయినట్టయి, వులిక్కిపడింది, భానుప్రియ. మత్తుగా మూలుగుతూ తలపక్కకి వాల్చేసింది.

ఆమె గొంతు విని, తలెత్తి చూశాడు శ్రీధర్. మరుక్షణం అతని చేతిలోంచి ఆమె చెయ్యి జారిపోయింది.

క్షణాల్లో ఎర్రబడిపోయింది భానుప్రియ చెక్కిలి. వాలిపోయిన సోగకళ్లతో శ్రీధర్ వంక వాలుగా చూస్తూ, తలుపు తీసుకుని బయటకు వెళ్లిపోయిందామె.

★ ★ ★

గొంతు పగిలిపోయేలా కూతపెడుతూ పరిగెడుతోంది రైలింజను ఆ చీకట్లో. తాను అలిసిపోయి, పొగలు, సెగలూ చిమ్ముతున్నా, తనను నమ్ముకుని తన వెనకే వస్తున్న మిగిలిన పెట్టెల్ని మాత్రం చల్లటి పైరగాలులతో నింపి, తనకు 'చేతనయిన' చక్రాల సంగీతంతో జోలపాడుతూ మోసుకెళుతోంది వందలమంది జనాలని.

మరుసటి రెండు రోజుల శెలవులకు, మరో రోజు లీవు తీసుకుని, దీపికను చూసిరావడానికి వూరు బయలుదేరాడు శ్రీధర్.

కిటికీ దగ్గర కూర్చుని చీకట్లోకి చూస్తూ ఆలోచిస్తున్నాడు. భానుప్రియ గుర్తొచ్చిందతనికి. భానుప్రియ నిజంగానే అందగత్తె. ఆమెని వర్ణిస్తూ కథ రాయడం మొదలుపెడితే కావ్యం అవుతుందది. కానీ..తొలిక్షణంలో ఆమెలో ఒక అందాన్ని చూస్తే..మరుక్షణం తన భార్యలోని అదే అందం, తనివితీరా ఆ అందాన్ని అనుభవించిన తియ్యటి అనుభూతి గుర్తుకొచ్చేవి తనకు. అంతేకాదు, ఉదయం భానుప్రియ సాన్నిధ్యంలో కలిగిన వుద్వేగం, ఈ క్షణంలో లేదు. కరిగి, బలహీనపడిపోయింది అతని స్మృతిలో..ఎందుకిలా?

వివేచనకు అందే సమాధానం ఒక్కటే...

ప్రతి మగాడికీ పరాయి స్త్రీలో ఏదో ఒక అందం కనిపిస్తుంది, ఆకర్షిస్తుంది. కానీ, ఆ ఆకర్షణకుండే శక్తి క్షణకాలం మాత్రమే. ఆమె అటు తిరగ్గానే మనసులోంచి కరిగి, జారిపోతుందా అనుభూతి.

ఆత్మీయతానుబంధం లేని పరాయి స్త్రీ ఆకర్షణ క్షణకాలంకంటే ఎక్కువ సేపు బంధించలేదు మనసుని.

కానీ భార్యాభర్తల బంధం అలాంటిది కాదు.

ప్రతి భర్తకూ తన భార్యలో ఒక 'ఆత్మబంధం' కనిపిస్తుంది. ఆమెను చూడగానే, ఈమె నాది, నా స్వంతం, నాలోని సగభాగం అనే భావన కలుగుతుంది. శృంగారాన్ని ఆమెతో పంచుకోవాలనే వుత్సాహం పుట్టుకొస్తుంది. తనది కాని స్త్రీలో కనిపించే ఆత్మీయత లేని ఆకర్షణ అశాశ్వతం.

కమ్మని దాంపత్య జీవితం భార్యాభర్తలిద్దరికీ అందించే ప్రతి అనుభవంలోని అనుభూతి సుమధురం, సుస్థిరం, ఆజన్మాంతరమూ శాశ్వతం. అదే దాంపత్యంలోని రహస్యాలలో ఒక రహస్యం. ☆

## కొత్త రూపం

**రోజురోజుకీ ప్రేక్షకుల అభిరుచులు మారుతున్నాయి. దానికి తగ్గట్టుగా తారలు తమ అందచందాల్ని మెరుగుపరచుకుంటున్నారు. హేమమాలినీ తనయ ఈషా డియోల్ ఇప్పుడు ఈ పనిలోనే నిమగ్నమై ఉంది. రోజూ జిమ్‌లకి వెళ్లడం, కార్లలో తిరగడం ఇప్పుడెక్కువగా చేస్తోంది. ఈ కార్యక్రమాలతో పాటు ఆమె జాయెద్‌ఖాన్‌తో కలిసి చెట్టాపట్టాలేసుకు తిరుగుతోంది. ఈ సంగతి గురించి అడిగితే కోపంగా సమాధానం ఇస్తోంది. అసలు సంగతేమిటో కొన్నాళ్ళాగితే గానీ తెలియదు.**

